## అధికారుల ముంగిట

**PRAKASAM DISTRICT**

# అభ్యర్థుల భవితవ్యం




- జిల్లా కలెక్టర్‌కు అందిన సచివాలయ పరీక్ష ఫలితాల మెరిట్ లిస్ట్
- రోస్టర్ పాయింట్ల విడదీతలో అధికారులు తలమునకలు
- జిల్లాలో 9,900 ఉద్యోగాలకు 49,386 మంది అర్హత
- మెరిట్ ప్రాతిపదిన అర్హులైన అభ్యర్థులకు నేడో, రేపో కాల్ లెటర్లు
- సర్టిఫికేట్ల వెరిఫికేషన్‌కు 80 బృందాలు
- శాఖల వారీగా బాధ్యతల అప్పగింత

గ్రామ సచివాలయాల పోస్టులకు క్వాలిఫై అయిన అభ్యర్థులు..

| పోస్టు పేరు | పోస్టుల సంఖ్య | అర్హుల సంఖ్య | జిల్లా టాపర్ | సాధించిన మార్కులు |
|---|---|---|---|---|
| గ్రేడ్–5 పంచాయతీ సెక్రటరీ | 499 | 10,800 | డి.వెంకటరామిరెడ్డి | 111.25 |
| మహిళా పోలీస్ ఉమెన్, చైల్డ్ అసిస్టెంట్, వార్డు ఉమెన్ వీకర్ సెక్షన్ అసిస్టెంట్ | 1055 | 2,199 | వెన్నా శిరీష | 105.5 |
| వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ | 884 | 10,800 | డి. వెంకటరామిరెడ్డి | 111.25 |
| గ్రేడ్–2 విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ | 709 | 1,875 | పి.శ్రీనివాసులు | 108.5 |
| విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ | 150 | 239 | పి.శ్రీధర్ రెడ్డి | 111.25 |
| విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ | 84 | 268 | పి.సాయి సందీప్ | 100.5 |
| గ్రేడ్–6 పంచాయతీ సెక్రటరీ (డి.ఎ) | 884 | 607 | వి.మహేశ్వర్‌రెడ్డి | 93 |
| యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్ | 806 | 328 | పి.లావయ్య | 109.25 |
| గ్రేడ్–3 ఏఎన్ఎం, వార్డు హెల్త్ సెక్రటరీ | 909 | 3,019 | భాగ్యలక్ష్మి | 122.25 |
| సెరికల్చర్ అసిస్టెంట్ | 18 | 83 | ఎస్.సురేష్ నాయక్ | 107.5 |
| గ్రేడ్–2 ఇంజనీరింగ్ అసిస్టెంట్ | 884 | 2,406 | పి.రత్నయ్య | 114.75 |
| గ్రేడ్–2 విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ | 79 | 1,736 | జి.నాగార్జున | 112 |
| గ్రేడ్–3 విలేజ్ సర్వేయర్ | 884 | 1,736 | జి.నాగార్జున | 112 |

ఒంగోలు అర్బన్:

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగాల పరీక్ష ఫలితాల తుది జాబితా తయారీలో జిల్లా అధికార యంత్రాంగం తలమునకలైంది. ఫలితాల మెరిట్ లిస్టు శనివారం కలెక్టర్లకు అందడంతో తుది జాబితా సిద్ధం చేసేందుకు జిల్లా కలెక్టర్ పోల భాస్కర్ నేతృత్వంలో డిస్ట్రిక్ సెలక్షన్ కమిటీ (డీఎస్సీ)తో పాటు జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తోంది. మెరిట్ లిస్టు నుంచి రోస్టర్ పాయింట్ల విడదీతలో

– మిగతా 13లో ▶

Jntufastupdates.com

# అధికారుల ముంగిట అభ్యర్థుల భవితవ్యం

▶ మొదటి పేజీ తరువాయి

శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం బిజీ బిజీగా మారిపోయింది. ఉద్యోగాల భర్తీకి సంబంధించి లోకల్ అభ్యర్థులకు 80 శాతం, నాన్‌లోకల్ అభ్యర్థులకు 20 శాతం కేటాయించారు. దీనిలో రిజర్వేషన్లు (బీసీ, ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు, మహిళలు), మెరిట్ ఆధారంగా తుది జాబితా సిద్ధం చేయనున్నారు. ఆదివారం సాయంత్రానికి తుది జాబితా సిద్ధం అవుతుందని సమాచారం. అర్హులైన అభ్యర్థులకు నేడు లేక రేపు కాల్ లెటర్లు అందే అవకాశం కనిపిస్తోంది. కాల్ లెటర్లు పంపిణీ అనంతరం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించనున్నారు. అందుకోసం అధికారులతో 80 బృందాలు సిద్ధం చేశారు. అయితే వెరిఫికేషన్ కేంద్రాలు ఎక్కడనేది స్పష్టత రావాల్సి ఉంది.

| | |
|---|---|
| జిల్లాలో గ్రామ, వార్డు కేటగిరీల్లో పోస్టులు | **9900** |
| రాత పరీక్షకు హాజరైన అభ్యర్థుల సంఖ్య | **1,33,503** |
| క్వాలిఫై అయినవారి సంఖ్య | **49,386** |

డీఆర్‌డీఏ కార్యాలయంతో పాటు మరికొన్ని కేంద్రాలను ఏర్పాటు చేయనుననట్లు సమాచారం. జిల్లాలో గ్రామ, వార్డు కేటగిరిల్లో 9900 ఉద్యోగాలు కేటాయించగా రాత పరీక్షకు 1,33,503 మంది హాజరయ్యారు. కాగా వారిలో 49,386 మంది క్వాలిఫై అయినట్లు సమాచారం. రోస్టర్ పాయింట్ల విడదీతకు జిల్లాలో అర్బన్ లోకల్ బాడీలకు సంబంధించి ఒంగోలు నగరపాలక సంస్థ అధికారులకు బాధ్యతలు అప్పగించారు. దీనితోపాటు పలు శాఖలకు రోస్టరు పాయింట్ల విడదీత బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది.

**వార్డు సచివాలయాల పోస్టుల టాపర్ అభ్యర్థులు..**

| పోస్టు పేరు | జిల్లా టాపర్ | సాధించిన మార్కులు |
|---|---|---|
| వార్డు అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ | చంద్ర లోకేష్ | 99.25 |
| గ్రేడ్–2 వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీ | డి.వెంకటరామిరెడ్డి | 105 |
| గ్రేడ్–2 వార్డ్ ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీ | కె.సందీప్ | 90.25 |
| వార్డు ఎడ్యుకేషన్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ | ఎం.సతీష్ | 93.75 |
| వార్డు వెల్ఫేర్ డవలప్‌మెంట్ సెక్రటరీ | కట్టా ఈశ్వరయ్య | 89.25 |
| గ్రేడ్–2 వార్డు ఎమినిటీస్ సెక్రటరీ | పి.రత్నయ్య | 114.75 |

**గ్రామ సచివాలయాల పోస్టులకు క్వాలిఫై అయిన అభ్యర్థులు..**

గ్రేడ్–5 పంచాయతీ సెక్రటరీ 10,800 మంది అర్హత సాధించగా, మహిళా పోలీస్ ఉమెన్ అండ్ చైల్డ్ అసిస్టెంట్, వార్డు ఉమెన్ వీకర్ సెక్షన్ అసిస్టెంట్లకు 2199, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు 10800, గ్రేడ్–2 విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ పోస్టులకు 1875, విలేజ్ హార్టీకల్చర్ అసిస్టెంట్‌లకు 239, విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్లకు 268, గ్రేడ్–6 పంచాయతీ సెక్రటరీ (డిజిటల్ అసిస్టెంట్)లకు 607, యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్‌లకు 328, గ్రేడ్–3 ఏఎన్‌ఎం, వార్డు హెల్త్ సెక్రటరీలకు 3019, సెరికల్చర్ అసిస్టెంట్లకు 83, గ్రేడ్–2 ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు 2406, గ్రేడ్–2 విలేజ్ రెవెన్యూ ఆఫీసర్‌లకు 1736, గ్రేడ్–3 విలేజ్ సర్వేయర్లకు 1736 మంది క్వాలిఫై అయ్యారు.

**అర్బన్ లోకల్ బాడీ (యూఎల్‌బీ) లో క్వాలిఫై అయిన అభ్యర్థులు...**

జిల్లాలోని 8 మున్సిపాలిటీ, నగర పంచాయతీల్లో ఆరు రకాల కేటాగిరి ఉద్యోగాల్లో ఒక్కో దానికి 171 పోస్టులను కేటాయించారు. వారిలో వార్డు అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీలకు 10801, గ్రేడ్–2 వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలకు 196, గ్రేడ్ వార్డ్ ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీ 256, వార్డు ఎడ్యుకేషన్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలకు 1538, వార్డు వెల్ఫేర్ డవలప్‌మెంట్ సెక్రటరీలకు 499, గ్రేడ్–2 వార్డు ఎమినిటీస్ సెక్రటరీలకు 2406 మంది క్వాలిఫై అయ్యారు.

వీరిలో మెరిట్, రిజర్వేషన్ ఇతర ప్రామాణికాల ప్రకారం ఒక్కో కేటాగిరిలో 171 మందిని ఎంపిక చేస్తారు. అయితే ఆరు కేటాగిరిలకు సంబంధించి ఇప్పటికే పనిచేస్తున్న వారు 31 మంది ఉన్నారు. వీరిని మినహాయించి మిగిలిన పోస్టులను భర్తీ చేస్తారు.

అర్బన్ లోకల్ బాడీలకు సంబంధించి జిల్లాలోని ఒంగోలు నగరపాలక సంస్థతోపాటు అద్దంకి, చీమకుర్తి, చీరాల, గిద్దలూరు, కనిగిరి, కందుకూరు, మార్కాపురం మున్సిపాలిటీ, నగర పంచాయతీల్లో మొత్తం ఆరు కేటగిరీల్లో 1026 ఉద్యోగాలు కేటాయించారు. అర్బన్ లోకల్ బాడీల్లో మొత్తం 1197 వార్డు సచివాలయాలు ఉన్నాయి.

**ఎంపిక విధానం ఇలా...**

రిజర్వేషన్ల వారీగా లోకల్, నాన్ లోకల్ శాతం ప్రకారం రోస్టర్ పాయింట్లు విడదీస్తారు. అనంతరం మెరిట్ లిస్టు నుంచి రిజర్వేన్ల వారీగా తుది జాబితాను రూపొందిస్తారు. జాబితా సిద్ధం అయిన తర్వాత ఆ జాబితాను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడం జరుగుతుంది. అనంతరం ఎంపికైన అభ్యర్థులకు ఎస్ఎంఎస్, మెయిల్ ద్వారా వెరిఫికేషన్ వివరాలను పంపుతారు. వివరాల్లో హాల్ టికెట్ నంబర్, వెరిఫికేషన్ కేంద్రం చిరునామా, సమయం తదితర వివరాలు ఉంటాయి.

**ఎంపికైన అభ్యర్థులు పాటించాల్సినవి ఇవీ..**

ఎస్ఎంఎస్ అందిన అభ్యర్థులు సర్టిఫికెట్లను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసి అనంతరం డౌన్‌లోడ్ చేసి, ప్రింట్లు తీసుకోవాలి. వాటితో పాటు ఒరిజినల్ సర్టిఫికెట్లతో వెరిఫికేషన్ కేంద్రాలకు హాజరు కావాల్సి ఉంటుంది. జెరాక్స్ కాపీలు కాకుండా డౌన్‌లోడ్ చేసిన సర్టిఫికెట్లనే అభ్యర్థులు తప్పకుండా వెరిఫికేషన్‌కు తీసుకెళ్లాల్సి ఉంటుంది. డౌన్‌లోడ్ చేయడం వలన ప్రింట్ తీసిన కాపీపై హాల్ టికెట్ నంబర్ వస్తుంది. కాబట్టి తప్పని సరిగా ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు డౌన్‌లోడ్ కాపీలనే తీసుకెళ్లాల్సి ఉంటుంది.


Jntufastupdates.com